# APTET – May – 2018

## (PAPER – 1)

## 10-6-2018 – S2

1. "Maturation refers to the emergence of an organism's genetic potential. It consists of a series of programmed changes" – stated by

   1. Anderson
   2. Erickson
   3. Gessel
   4. Craig

   'పరిపక్వత అంటే జన్యు సంభావ్యతతో జీవి ఆవిర్భావాన్ని తెలుపుతుంది. ఇది ముందుగా నిర్ణయించిన ప్రణాళికా మార్పులతో కూడుకున్నది' అన్నవారు

   1. ఆండర్సన్
   2. ఎరిక్సన్
   3. గెస్సెల్
   4. క్రైగ్

2. ‘Cephalocaudal development’

   1. Proceeds in the direction of longitudinal axis, i.e., from head to foot.
   2. Proceeds from foot to head
   3. is done at a time in head and feet
   4. depends on the size of the head.

   ‘శిరః పాదాభిముఖవికాసం’

   1. అనుదైర్ఘ్య పద్ధతిలో శిరస్సు నుండి పాదాభిముఖంగా జరుగుతుంది.
   2. పాదాల నుంచి శిరస్సువైపు జరుగుతుంది
   3. శిరస్సు, పాదాలలో ఒకేసారి జరుగుతుంది
   4. శిరస్సు పరిమాణంపై ఆధారపడుతుంది

3. In solitary play, children will

   1. play with others
   2. play alone
   3. share play materials with others
   4. play same game throughout the day

   ఏకాంత క్రీడలో పిల్లలు

   1. ఇతరులతో కలిసి ఆడుకుంటారు
   2. ఒంటరిగా ఆడుకుంటారు
   3. ఇతరులతో ఆటవస్తువులు పంచుకుంటారు
   4. రోజంతా ఒకే ఆట ఆడతారు

4. According to Piaget, children will learn the concept of object permanence during.

   1. Sensory motor stage.
   2. Pre-operational stage.
   3. Concrete operational stage.
   4. Formal operational stage.

   పియాజే ప్రకారం పిల్లలు వస్తుస్థిరత్వ భావన నేర్చుకునేదశ

   1. ఇంద్రియ చాలక దశ
   2. పూర్వ ప్రచాలక దశ
   3. మూర్త ప్రచాలక దశ
   4. అమూర్త ప్రచాలక దశ

5. "The moral development of a person depends on the person's cognitive abilities" opined by

   1. Chomsky
   2. Tolman
   3. Piaget
   4. Kohlberg

   'వ్యక్తి నైతికవికాసం అతని సంజ్ఞానాత్మక సామర్థ్యాలపై ఆధారపడి ఉంటుంది' అని అభిప్రాయపడినవారు

   1. చోమ్ స్కీ
   2. టోల్‌మన్
   3. పియాజె
   4. కోల్‌బర్గ్

6. According to Erickson the Psychosocial critical situation faced by the children during Adolescence is

   1. Trust Vs Mistrust
   2. Autonomy Vs Doubt
   3. Role identity Vs Role confusion
   4. Integrity Vs Despair

   ఎరిక్సన్ ప్రకారం 'కౌమారం'లో పిల్లలు ఎదుర్కొనే మనోసాంఘిక క్లిష్ట పరిస్థితి

   1. నమ్మకం - అపనమ్మకం
   2. స్వయం ప్రతిపత్తి - సందేహం
   3. పాత్ర గుర్తింపు - పాత్ర సందిగ్ధం
   4. సమగ్రత - నిరాశ

7. The approximate IQ of slow learners is

   మంద / నిదాన అభ్యాసకుల ప్రజ్ఞాలబ్ధి సుమారు

   1. 90 -110
   2. 90 -100
   3. 70 - 89
   4. 110 - 120

8. One of the following is not a sub test of Differential Aptitude Test (DAT).

1. Picture Completion Test
2. Verbal Reasoning
3. Spatial Relations
4. Mechanical Reasoning

కింది వానిలో డిఫరెన్షియల్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (DAT) ఉపపరీక్ష కానిది

1. చిత్రపూరణ పరీక్ష
2. శాబ్దిక వివేచనం
3. స్థాన సంబంధాలు
4. యాంత్రిక వివేచనం

9. The secretion of the following gland regulates Calcium level in blood.

1. Adrenal gland
2. Thyroid gland
3. Parathyroid gland
4. Pancreas

ఈ గ్రంథి యొక్క స్రావకము రక్తంలోని కాల్షియం స్థాయిని నియంత్రిస్తుంది.

1. అధివృక్క గ్రంథి
2. అవటు గ్రంథి
3. పార్శ్వ అవటు గ్రంథి
4. క్లోమం

10. Rishi wants to purchase a car but he is scared of its maintenance. The conflict of Rishi is.

1. Approach - Approach
2. Avoidance - Avoidance
3. Approach - Avoidance
4. Double approach - Avoidance

రిషికి కారు కొనుక్కోవాలని ఉంది కాని దాని నిర్వహణ గురించి భయపడుతున్నాడు, రిషిలోని సంఘర్షణ

1. ఉపగమ - ఉపగమ
2. పరిహార - పరిహార
3. ఉపగమ - పరిహార
4. ద్వి ఉపగమ - పరిహార

11. Abhishek was beaten by his class teacher for no reason. Abhishek got angry on his teacher, but showed his anger on his younger brother at home. Here the defense mechanism used is

1. Displacement
2. Repression
3. Identification
4. Regression

అభిషేక్‌ను తరగతి ఉపాధ్యాయుడు అకారణంగా దండించాడు. దానితో అభిషేక్‌కు తన ఉపాధ్యాయునిపై కోపం వచ్చింది. కానీ అతడు తన కోపాన్ని ఇంటివద్ద తమ్మునిపై చూపాడు. ఇక్కడ ఉపయోగించబడిన రక్షణ తంత్రం

1. విస్తాపనము
2. దమనం
3. తాదాత్మీకరణ
4. ప్రతిగమనం

12. To assess attitude, 'Equal appearing interval scale' was prepared by

1. Guttman
2. Likert
3. Thorndike
4. Thurston

వైఖరిని మాపనం చేయుటకు 'ఈక్వల్ అప్పియరింగ్ ఇంటర్వెల్' స్కేలు రూపొందించినవారు

1. గట్‌మన్
2. లైకర్ట్
3. థార్న్‌డైక్
4. థర్‌స్టన్

13. Ramu learnt Russian language. Now he wants to learn cycling. Here the transfer of learning would be.

1. Positive
2. Negative
3. Zero
4. Bilateral

రాము రష్యన్ భాషను నేర్చుకున్నాడు. ఇప్పుడు అతను సైకిల్ తొక్కటం నేర్చుకోదలిచాడు. ఇక్కడ అభ్యసన బదలాయింపు రకం

1. అనుకూల
2. వ్యతిరేక
3. శూన్య
4. ద్విపార్శ్వ

14. Use of Mnemonics will enhance

    1. Memory
    2. Forgetting
    3. Interference
    4. Deja vu

    కొండగుర్తులను ఉపయోగించడం వలన పెంపొందేది

    1. స్మృతి
    2. విస్మృతి
    3. జోక్యప్రభావం
    4. డెజావూ

15. Swathi learnt a set of 30 meaningless words in 30 attempts. After few days she was asked to relearn the same material. This time she took 12 attempts to relearn the material. Her saving score is.

    స్వాతి 30 పదాలుగల అర్ధరహిత పదాల జాబితాను 30 ప్రయత్నాల్లో నేర్చుకోగలిగింది. కొన్ని రోజుల తర్వాత ఆమెను మరలా అదే జాబితాను నేర్చుకోమనగా, ఈసారి ఆమె 12 ప్రయత్నాల్లో తిరిగి నేర్చుకోగలిగింది. ఆమె పొదుపు గణన

    1. 20%
    2. 60%
    3. 40%
    4. 72%

16. Theory of hierarchy of needs was proposed by

1. Watson
2. Hurlock
3. Maslow
4. Atkinson

అవసరాల అనుక్రమణిక సిద్ధాంతం ప్రతిపాదించినవారు

1. వాట్సన్
2. హర్‌లాక్
3. మాస్లోవ్
4. అట్కిన్‌సన్

17. One of the following is not related to psychomotor domain.

1. Imitation
2. Responding
3. Precision
4. Articulation

కింది వానిలో ఒకటి మానసిక చలనాత్మక రంగానికి చెందనిది

1. అనుకరణ
2. ప్రతిస్పందించటం
3. సునిశితత్వం
4. ఉచ్ఛారణ

18. According to Vygotsky the lower level mental function is

1. Questioning
2. Analysis
3. Synthesis
4. Creative thinking

వైగోట్స్కీ ప్రకారం దిగువ స్థాయి మానసిక ప్రక్రియ

1. ప్రశ్నించటం
2. విశ్లేషించటం
3. సంశ్లేషించటం
4. సృజనాత్మక ఆలోచన

19. In Pavlov experiment, the dog salivated when food is given along with the sound of bell. Here the salivation of dog is a

1. Conditioned stimulus
2. Conditioned response
3. Unconditioned stimulus
4. Unconditioned response

పావ్‌లోవ్ ప్రయోగంలో గంట శబ్దంతోపాటు ఆహారాన్ని ఇచ్చినప్పుడు కుక్క లాలాజలం స్రవించింది. ఇక్కడ కుక్క లాలాజలం స్రవించటం అనేది

1. నిబంధిత ఉద్దీపన
2. నిబంధిత ప్రతిస్పందన
3. నిర్నిబంధిత ఉద్దీపన
4. నిర్నిబంధిత ప్రతిస్పందన

20. The following law of learning was not proposed by Thorndike

1. Law of readiness
2. Law of exercise
3. Law of reinforcement
4. Law of effect

క్రింది వానిలో థార్న్‌డైక్ ప్రతిపాదించని అభ్యసన నియమం

1. సంసిద్ధతా నియమం
2. అభ్యాస నియమం
3. పునర్బలన నియమం
4. ఫలిత నియమం

21. One among the following is not a Gestaltist

1. Kohler
2. Koffka
3. Erickson
4. Wertheimer

కింది వారిలో గెస్టాల్ట్ వాది కానివారు

1. కోహ్లర్
2. కోఫ్కా
3. ఎరిక్‌సన్
4. వర్దిమర్

22. The American psychologists Miller and Dollard are related to the following theory.

1. Trial and error theory
2. Social learning theory
3. Classical conditioning
4. Operant conditioning

మిల్లర్ మరియు డొలార్డ్ అనే అమెరికన్ సైకాలజిస్ట్‌లకు ఈ సిద్ధాంతంతో సంబంధం కలదు

1. యత్నదోష సిద్ధాంతం
2. సాంఘిక అభ్యసన సిద్ధాంతం
3. శాస్త్రీయ నిబంధన సిద్ధాంతం
4. కార్యసాధక నిబంధన సిద్ధాంతం

23. As per RTE Act - 2009 the number of teachers required for a primary school of strength 125 is

RTE చట్టం - 2009 ప్రకారం ఒక ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సంఖ్య 125 అయిన, కావలసిన ఉపాధ్యాయుల సంఖ్య

1. 2
2. 3
3. 4
4. 5

24. Non-Directive counseling was introduced by

1. Freud
2. Williamson
3. Rogers
4. Thorne

అనిర్దేశిక కౌన్సిలింగ్‌ను ప్రవేశపెట్టిన వారు

1. ఫ్రాయిడ్
2. విలియంసన్
3. రోజర్స్
4. థార్న్

25. Raju is a school Headmaster. He always insists teachers to follow his orders whether they like it or not. The leadership style of Raju is

1. Participatory leadership
2. Directive leadership
3. Permissive leadership
4. Laissez-faire leadership

రాజు ఒక స్కూలు ప్రధానోపాధ్యాయుడు. అతను ఎప్పుడూ ఉపాధ్యాయులకు ఇష్టం ఉన్నా లేకున్నా తన ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలంటాడు. రాజు యొక్క నాయకత్వ శైలి

1. సహభాగి నాయకత్వం
2. నిర్దేశిత నాయకత్వం
3. అనుమతించే నాయకత్వం
4. జోక్యరహిత నాయకత్వం

26. According to PWD Act 1995 to certify a person as hearing impaired, he should have the hearing loss of following decibels or more in better ear.

1. 30 dBHL
2. 60 dBHL
3. 20 dBHL
4. 35 dBHL

**1995** PWD చట్టం ప్రకారం ఒక వ్యక్తిని శ్రవణ వైకల్యంగల వానిగా ధృవీకరించాలంటే అతనికి బాగా వినపడుతున్న చెవి వినికిడి లోపం కింది డెసిబెల్స్‌గానీ అంతకన్నా ఎక్కువ కానీ ఉండాలి.

1. 30 డెసిబెల్స్
2. 60 డెసిబెల్స్
3. 20 డెసిబెల్స్
4. 35 డెసిబెల్స్

27. The method explained by Kilpatrick is

1. Lecture method
2. Heuristic method
3. Project method
4. Historical method

కిల్‌పాట్రిక్ వివరించిన పద్ధతి

1. ఉపన్యాస పద్ధతి
2. అన్వేషణా పద్ధతి
3. ప్రకల్పనా పద్ధతి
4. చారిత్రక పద్ధతి

28. Student centered method among the following is

1. Lecture method
2. Heuristic method
3. Historical method
4. Lecture demonstration method

కింది వానిలో విద్యార్థి కేంద్రిత పద్ధతి

1. ఉపన్యాస పద్ధతి
2. అన్వేషణా పద్ధతి
3. చారిత్రక పద్ధతి
4. ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి

29. As per NCF 2005, Mathematisation means -

1. Logical thinking
2. Giving more home work
3. Teaching Mathematics
4. Conducting more number of examinations in Mathematics

NCF 2005 ప్రకారం గణితీకరణ అంటే

1. తార్కికంగా ఆలోచించటం
2. ఎక్కువ ఇంటిపని ఇవ్వటం
3. గణితాన్ని బోధించటం
4. గణితంలో ఎక్కువ పరీక్షలు నిర్వహించటం

30. Audio Visual aid among the following is

1. Computer
2. Slides
3. Models
4. Bulletin Board

ఈ కింది వానిలో దృశ్యశ్రవణ ఉపకరణం

1. కంప్యూటర్
2. స్లైడులు
3. నమూనాలు
4. బులిటిన్ బోర్డ్

31. ఒక హల్లుకు, అదే హల్లు ఒత్తుగా చేరితే ఆ అక్షరం

1. సంయుక్తం
2. ద్విత్వం
3. అల్పప్రాణం
4. పరుషం

32. తెలుగు తల్లి తోటలోని
వెలుగులీను పువ్వులం.....
అని జంధ్యాల వెంకటేశ్వరశాస్త్రిగారు రచించిన గేయం పేరు

1. ఏమవుతుందో
2. ఆణిముత్యాలు
3. నీతిపద్యాలు
4. తొలకరి చిరుజల్లులు

33. శరదృతువులో వచ్చే పండుగ

1. ఉగాది
2. సంక్రాంతి
3. శ్రీరామనవమి
4. దసరా

34. రామయ్య "గొర్రెతోక" ఆదాయంతో జీవితాన్ని భారంగా గడిపేవాడు.
"గొర్రెతోక" జాతీయాన్ని-ఈ అర్థంలో ఉపయోగిస్తారు

1. అమితంగా పెరిగేది
2. అసలు లేనిది
3. ఎక్కువగా పెరిగేది
4. ఎదుగుదల లేనిది

35. కూరిమి గల దినములలో
నేరము లెన్నడును గలుగనేరవు, మఱియా
........... తరువాత వచ్చే పద్యపాదం గుర్తించండి.

1. కూరిమి విరసంబైనను
2. తెప్పలుగ చెరువు నిండిన
3. బాధ వెనుక సుఖము బహుళమై చెలగురా
4. బొగ్గు పాల కడుగ పోవునా మలినంబు

36. మద వృషభమ్ములు కొమ్ములు గ్రుమ్ముచు. ఈ వాక్యంలో
"వృషభం' అను పదానికి అర్థం

1. ఆవు
2. ఎద్దు
3. దున్నపోతు
4. ఖడ్గమృగం

37. కింది వాటిని జతపర్చండి

| | |
|---|---|
| (అ) కోపంతో | (క) తేలిపోవడం |
| (ఆ) బాధతో | (గ) ఊగిపోవడం |
| (ఇ) ఊహల్లో | (చ) కుంగిపోవడం |

1. అ - క; ఆ - గ; ఇ - చ
2. అ - గ; ఆ - చ; ఇ - క
3. అ - చ; ఆ - గ; ఇ - క
4. అ - గ; ఆ - క; ఇ - చ

38. మన రాష్ట్రంలో గ్రంథాలయ ఉద్యమాన్ని చేపట్టింది

1. స్వామీ దయానంద సరస్వతి
2. సుందర్‌లాల్ బహుగుణ
3. గాడిచర్ల హరి సర్వోత్తమరావు
4. నంబూద్రిపాద్

39. బొగ్గును మండించడం ద్వారా వెలువడే శక్తితో నీటిని ఆవిరిగా మార్చి ఆ నీటి ఆవిరితో టర్బయిన్లను తిప్పడం వలన ఉత్పత్తి అయ్యే విద్యుత్తు

1. హైడ్రో విద్యుత్తు
2. థర్మల్ విద్యుత్తు
3. అణు విద్యుత్తు
4. పవన విద్యుత్తు

40. గానయోగ్యమై, రెండు పాదాలే కలిగి ఉండే జాతి పద్యం

1. ఉత్పలమాల
2. చంపకమాల
3. ఆటవెలది
4. ద్విపద

41. మంచివారి హృదయంలో భగవంతుడుంటాడు.
'హృదయం' అను పదానికి వికృతి

1. ఎద
2. ఎదిరి
3. ఎదుగు
4. ఎదురాడు

42. మన చరిత్ర, సంస్కృతులను ప్రతిబింబించే ప్రాచీన కట్టడాల ప్రాధాన్యతను గుర్తించి పరిరక్షించుకోల్సిన ఆవశ్యకతను తెలియజేసే నేపథ్యం గల పాఠ్యాంశం.

1. సందేశం
2. అజంతా చిత్రాలు
3. అమ్మకోసం
4. హరిశ్చంద్రుడు

43. కింది వాక్యాలలో హేత్వర్థక వాక్యాన్ని గుర్తించండి.

1. రవి పని చేస్తాడో చెయ్యడో!
2. మా ఇంట్లో అమ్మ పూజలు చేస్తుంది
3. వర్షాలు లేక పంటలు పండలేదు
4. దయచేసి మాట్లాడకండి

44. 'వెచ్చని' పదం ఈ గణానికి చెందింది.

1. నగణము
2. సగణము
3. జగణము
4. భగణము

45. గబ్బిలము, ఫిరదౌసి గ్రంథకర్త

1. దువ్వూరి రామిరెడ్డి
2. గుర్రం జాషువా
3. దేవరకొండ బాలగంగాధర తిలక్
4. సి. నారాయణరెడ్డి

46. రాతిని శిల్పంగా చెక్కాడు. ఈ వాక్యంలో ఔపవిభక్తి ప్రత్యయం

1. ని
2. తి
3. గా
4. డు

47. 'కరీంద్రం' పదాన్ని విడదీయగా వచ్చిన రూపం

1. కరి + ఈంద్రం
2. కరిన్ + ఇంద్రుడు
3. కరి + ఇంద్రం
4. కరీంద్ర + అము

48. 'వనచరులు' అనగా

1. వనమునందు చరించువారు
2. వనమునందు చరించనివారు
3. దట్టమైన అడవిగలవారు
4. గ్రహముల యందు తిరుగువారు

49. దేవునికి పుష్పాలను అర్పిస్తాము.
ఈ వాక్యంలో 'పుష్పాలు' అనే పదానికి పర్యాయపదాలు

1. విరులు, పత్రాలు
2. పత్రాలు, దళాలు
3. సుమాలు, విరులు
4. నదులు, ఝరులు

50. సమ ప్రాధాన్యంగల వాక్యాలు ఏక వాక్యంగా ఏర్పడటం

1. సామాన్య వాక్యం
2. సంయుక్త వాక్యం
3. సంశ్లిష్ట వాక్యం
4. అసంపూర్ణ వాక్యం

కింది గద్యాన్ని చదివి **51-52** ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.

సాహిత్యం అంటే అభిరుచి ఉన్న ప్రతి ఒక్కరూ తెలుసుకోవలసిన మహాకావ్యాలలో గాథా సప్తశతి ఒకటి. హాలసిరి శాతకర్ణి అనే శాతవాహనరాజు, అనేక ప్రాకృత కవులు రచించిన పద్యాలను సేకరించి, సంకలించి ఈ పేరుతో క్రీ.శ. మొదటి శతాబ్దం ప్రథమ దశకంలో ఈ మహాకావ్యాన్ని లోకానికి అందించాడు.

51. 'గాథా సప్తశతి' ప్రత్యేకత

1. శాతవాహన రాజుచే విక్రయించబడడం
2. శాతవాహనుల గూర్చి తెలియజేయడం
3. ఆధునిక రచయితలకు అవకాశం దక్కడం
4. ప్రాకృత కవుల రచనలు తిరిగి గ్రంథస్థం కావడం

52. మహాకావ్యం అనే పదానికి విగ్రహవాక్యం

1. గొప్పదైన కావ్యం
2. కావ్యముచేత గొప్ప
3. మహాయును, కావ్యమును
4. గొప్పదనము వంటి కావ్యము

కింది పద్యాన్ని చదివి **53-54** ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.

ఎంత చదువు చదివి ఎన్ని విన్ననుగాని
హీనుడవ గుణంబు మానలేడు
బొగ్గుపాల గడుగ బోవునా మలినంబు
విశ్వదాభి రామ వినుర వేమ!

53. ఈ పద్యంలో వేమన చెప్పదలచినది

    **1.** బొగ్గు పాలను శుభ్రపరుస్తుంది

    **2.** హీనుడికి చదువు రాదు

    **3.** అవగుణాలున్న వాడు ఎన్నటికీ మారడు

    **4.** చదువుకు గుణానికి సంబంధం ఉంది

54. పై పద్యంలో కవి హీనుని దేనితో పోల్చాడు

    **1.** పాలతో

    **2.** సద్గుణరాశితో

    **3.** బొగ్గుతో

    **4.** మణితో

55. "బుద్ధి జీవుల అనుభవాల అభివ్యక్తే భాష" అన్నది

1. గాంధీ
2. ఠాగూర్
3. రామచంద్ర శుక్లా
4. ఇజ్లర్

56. స్ట్రిప్ ఛార్టులు, ఫ్లాష్ కార్డులు ఈ బోధనోపకరణాలకు చెందినవి

1. దృశ్య, శ్రవణ బోధనాభ్యసన ఉపకరణాలు
2. దృశ్య బోధనాభ్యసన ఉపకరణాలు
3. శ్రవ్యబోధనాభ్యసన ఉపకరణాలు
4. పంచపార్శ్వ బోధనోపకరణాలు

57. కృత్యాధార పద్ధతిని మొట్టమొదట మనదేశంలో ప్రస్తావించినది

1. ఈశ్వరీభాయి పటేల్ కమిటీ
2. యశ్‌పాల్ కమిటీ
3. లక్ష్మణ్ మొదలియార్ కమిటీ
4. జనార్ధనరెడ్డి కమిటి

58. విద్యార్థుల వాగ్దోషాలను తెలుసుకొని నివారించడానికి ఉపకరించే పఠనం

1. మౌనపఠనం
2. నిశ్శబ్దపఠనం
3. విస్తారపఠనం
4. ప్రకాశపఠనం

59. ఒక పాఠాన్ని బోధించడానికి ఎన్ని పీరియడ్లు అవసరమవుతాయో దృష్టిలో పెట్టుకొని రాసే ప్రణాళిక

1. విద్యా ప్రణాళిక
2. వార్షిక ప్రణాళిక
3. పాఠ్య ప్రణాళిక
4. సంస్థాగత ప్రణాళిక

60. నిర్దిష్ట కాలపరిమితికి నిర్ధారించిన అంశాల ఆధారంగా, ఆశించిన భాషాసామర్థ్యాలు పిల్లలు ఎంతమేరకు సాధించారో తెలుసుకోవడానికి ఉపకరించేది.

1. సంగ్రహణాత్మక మూల్యాంకనం
2. నియోజనం
3. నిర్దేశ్యం
4. ప్రాజెక్టుపని

61. The Bonsai tree can't even withstand a small dust storm or squall.

Choose the meaning of the word 'squall'.

1. a piece of cloth
2. a long stick
3. a strong wind
4. a heavy rain

62. Could light also change its nature when passed through a transparent medicine ?

Choose the synonym of the word 'transparent'.

1. limpid
2. obscure
3. important
4. pleasant

63. The crew of the ship was very friendly and courteous.

Choose the antonym of the word 'courteous'

1. affable
2. civil
3. rude
4. respectful

64. Choose the word with wrong spelling

   1. commemorate
   2. epilipsy
   3. virulent
   4. museum

65. I sat at the window and <u>looked out</u> at my cold white garden.

   Choose the meaning of the phrasal verb “looked out”.

   1. admired
   2. praised
   3. placed
   4. watched

66. Choose the word with a suffix.

   1. promise
   2. hurriedly
   3. spread
   4. leave

67. Choose the conjunction that can be used to write a complex sentence.

   1. but
   2. else
   3. because
   4. and

68. Choose the grammatically correct sentence from the following.

1. One of my friend is visiting me tomorrow
2. One of my friend are visiting me tomorrow.
3. One of my friends are visiting me tomorrow.
4. One of my friends is visiting me tomorrow.

69. Raman ……….. his discovery on March 16, 1928.

Choose the correct form of verb that fits the blank.

1. announced
2. has announced
3. will announce
4. will have announced

70. You can eat as much as you like.

Choose the part of speech of the word ‘much’.

1. a common noun
2. a noun
3. an adjective
4. a conjunction

71. Stephen Hawking, who discovered Hawking Radiation, was a great scientist.

This sentence has

1. a noun clause
2. a conditional clause
3. a non-defining relative clause
4. a defining relative clause

72. I shall have ………. this novel by the end of next week.

Choose the correct form of verb that fits the blank.

1. had read
2. read
3. has read
4. reads

73. Rambabu is ……………. English teacher in a high school.

Choose the correct article that fits the blank.

1. a
2. an
3. the
4. No article needed.

74. I am not acquainted ………… this area.

Choose the correct preposition that fits the blank.

1. to
2. for
3. with
4. in

75. Puru is braver than most other Kings in the world.

Choose the superlative degree of this sentence.

1. Puru is one of the bravest kings in the world.
2. Very few kings in the world are as brave as Puru.
3. All the kings in the world are as brave as Puru.
4. No other king is as brave as Puru in the world.

76. You are staying in the town, aren’t you ?

This sentence indicates;

1. Suggestion
2. Request
3. Permission
4. Confirmation

77. He draws a salary of two thousand five hundred rupees.

Choose the correct question tag of the sentence.

1. isn’t it ?
2. doesn’t he ?
3. does he ?
4. will he ?

78. The teacher said to Ravi, “You are absolutely right”.

Choose the correct reported speech of the sentence.

1. The teacher said to Ravi that he is absolutely right.
2. The teacher said to Ravi that he was absolutely right.
3. The teacher told Ravi that he was absolutely right.
4. The teacher told Ravi that you are absolutely right.

79. Man cuts down hundreds of trees every year.

Choose the passive voice of the sentence.

1. Hundreds of trees are cut down by man every year.
2. Every year man cuts down by man of trees.
3. Hundreds of trees are being cut down by man every year.
4. Hundreds of trees were cut down by man every year.

80. Dad says, “I know a little. There are about six hundred islands. They are located between Indias coast and Myanmar.

Choose the word in the sentence that should contain an apostrophe.

1. Indias
2. there are
3. they are
4. islands

81. In a formal letter the name given to the address and date written at the top is:

1. Salutation
2. Heading
3. Body
4. Closing

82. Choose the list of words in the correct alphabetical order.

1. command, commander, commanding, commandant
2. commander, command, commandant, commanding
3. commander, commandant, commanding, command
4. command, commandant, commander, commanding

83. Read the passage and choose the correct answer to the question given after.

Tagore's early contact with nature helped him acquire the serenity of mood that distinguished him all his life. It was in his garden that he came to understand the principle of harmony that was at work throughout the universe.

Tagore was a distinguished man because of;

1. his love for nature
2. his writing about nature
3. his knowledge about nature
4. his serenity of mood acquired from nature

84. Read the passage and choose the correct answer to the question given after.

Bunny was a rabbit and it was always in the company of animals. One day he heard a pack of hunting dogs and was afraid of them. He asked the bear, the monkey, the zebra for help but could not get.

Bunny asked the monkey for help because;

1. it was a rabbit
2. it lived in a forest
3. it did not get help from the tiger
4. it may be killed by hunting dogs.

85. Choose the structural word.

1. book
2. red
3. but
4. bed

86. The reading that is useful for getting every detail of the text is;

1. extensive reading
2. intensive reading
3. slow reading
4. graphic reading

87. The purpose of 'activity packs' prepared by a teacher is;

1. to decrease the burden of homework.
2. to increase the amount of homework.
3. to supplement learning in the regular classrooms.
4. to encourage children to finish their work in time.

88. The following is an important feature of Grammar Translation Method.

1. Having elaborated explanations of grammar.
2. Having limited explanations of language functions.
3. Having elaborated explanations of language functions.
4. Having limited explanations of grammar.

89. Summative evaluation is;

1. a process of ongoing feedback on performance
2. a process of obtaining performance ratings
3. a process of identifying the areas of improvement
4. a process of identifying the problems of homework

90. The following needs the ability to analyse.

1. Listening to communicate
2. Listening for enjoyment
3. Listening to evaluate
4. Listening to solve problems

91. The ratio of ₹ 5 and ₹ 0.50 is

₹ 5 మరియు ₹ 0.50 గల నిష్పత్తి

1. 100 : 1
2. 50 : 1
3. 10 : 1
4. 5 : 1

92. Multiply $\frac{6}{13}$ by the reciprocal of $\left(\frac{-7}{16}\right)$ is

$\frac{6}{13}$ ను $\left(\frac{-7}{16}\right)$ యొక్క వ్యుత్క్రమంచే గుణించగా

1. $\frac{21}{104}$
2. $\frac{-21}{104}$
3. $\frac{96}{91}$
4. $\frac{-96}{91}$

93. If $\sqrt{17.64} = 4.2$ then the value of $\sqrt{0.001764}$ is

$\sqrt{17.64} = 4.2$ అయిన $\sqrt{0.001764}$ విలువ

1. 0.42
2. 0.042
3. 0.0042
4. 0.00042

94. $4^{2x} = 256$ then the value of $x$ is

$4^{2x} = 256$ అయిన $x$ విలువ

1. 1
2. 2
3. 3
4. 4

95. The interest on Rs. 62,500 for $1\frac{1}{2}$ year at 8% per annum compounded half yearly is (in rupees)

రూ॥ **62,500** లకు $1\frac{1}{2}$ సంవత్సరానికి **8%** చక్రవడ్డీ చొప్పున **6** నెలలకు ఒకసారి వడ్డీ లెక్కించే పద్దతిలో అయ్యే వడ్డీ **(**రూ॥ లలో**)**

1. 7804
2. 7500
3. 16232
4. 5000

96. The following four digit number known as ‘Kaprekar’s constant’

క్రింది నాల్గంకెల సంఖ్యలలో ‘కాప్రేకర్ స్థిరాంకం’ అని దీనిని అంటారు

1. 7641
2. 7146
3. 6741
4. 6174

97. 30 men can finish a work in 17 days. To finish the same work in 10 days the number of extra men required is

ఒక పనిని 30 మంది మనుష్యులు 17 రోజులలో పూర్తిచేయగలరు. అదేపనిని 10 రోజులలో పూర్తిచేయుటకు కావలసిన అదనపు మనుష్యుల సంఖ్య

1. 21
2. 30
3. 51
4. 11

98. Tushar bought one dozen lemons at Rs.60 and sold at the rate of Rs.40 per 10 then the percentage of gain or loss

1. 10% loss
2. 10% gain
3. 20% loss
4. 20% gain

తుషార్ ఒక డజను నిమ్మకాయలను రు॥ 60 కొని 10 నిమ్మకాయలు రు॥ 40 చొప్పున అమ్మిన అతనికి వచ్చు లాభం లేదా నష్టాన్ని శాతంలో

1. 10% నష్టం
2. 10% లాభం
3. 20% నష్టం
4. 20% లాభం

99. $5 \times 10000 + 0 \times 1000 + 8 \times 100 + 0 \times 10 + 7 \times 1$ is same as

$5 \times 10000 + 0 \times 1000 + 8 \times 100 + 0 \times 10 + 7 \times 1$ కు సమానమైనది

1. 50087
2. 50807
3. 5807
4. 5087

100. The seven digit number 7254 * 98 is divisible by 22 then the digit at * is

7254 * 98 అనే ఏడంకెల సంఖ్య **22** చే నిశ్శేషంగా భాగించబడిన * స్థానంలో ఉంచవలసిన అంకె

1. 0
2. 1
3. 2
4. 6

101. No. of lines passing through five points in which any three of them are non-collinear is

ఏవేని మూడు సరేఖీయాలు కాని ఐదు బిందువుల గుండా గీయగలిగే రేఖల సంఖ్య

1. 10
2. 9
3. 8
4. 5

102. The number of lines of symmetry in $45^o - 45^o - 90^o$ set square is

$45^o - 45^o - 90^o$ అనే మూలమట్టంనకు ఉండే రేఖీయ సౌష్ఠవ రేఖల సంఖ్య

1. 0
2. 1
3. 2
4. 3

103. The following can be the length of the third side of a triangle, whose two sides are 18 cm and 14 cm is (in cms)

18 సెం.మీ మరియు 14 సెం.మీ రెండు భుజాలుగా కలిగిన త్రిభుజానికి క్రింది కొలతలో మూడవ భుజంగా ఉండగలిగేది (సెం.మీ.లలో)

1. 3
2. 4
3. 5
4. 32

104. The area of a semi-circle of radius '4r' units is in sq. units

'4r' యూనిట్లు వ్యాసార్థంగా కలిగిన అర్థవృత్త వైశాల్యం చ॥యూ॥లలో

1. $12\ \Pi r^2$
2. $8\ \Pi r^2$
3. $4\ \Pi r^2$
4. $2\ \Pi r^2$

105. Area of a right angled triangle is 150 $cm^2$. If one of its perpendicular sides is 20 cm then its perimeter is (in cms)

ఒక లంబకోణ త్రిభుజ వైశాల్యం 150 సెం.మీ$^2$. లంబకోణం కలిగిన త్రిభుజ భుజాలలో ఒకటి 20 సెం.మీ. అయిన ఆ త్రిభుజ చుట్టుకొలత (సెం.మీ.లలో)

1. 20
2. 35
3. 50
4. 60

106. The diagonal of a square is 18cm then the side of a square is (in cms)

ఒక చతురస్ర కర్ణం **18** సెం.మీ. అయిన దాని భుజం (సెం.మీ.లలో)

1. 6
2. 9
3. $9\sqrt{2}$
4. $18\sqrt{2}$

107. If n = 4 then the value of $\frac{n^4}{4}+\frac{n^3}{2}+\frac{n^2}{4}$ is

n = 4 అయినపుడు $\frac{n^4}{4}+\frac{n^3}{2}+\frac{n^2}{4}$ విలువ

1. 28
2. 84
3. 100
4. 112

108. If $\frac{2}{3}x-\frac{1}{2}x = 4$ then the value of $x$ is

$\frac{2}{3}x-\frac{1}{2}x = 4$ అయిన '$x$' విలువ

1. 4
2. 8
3. 12
4. 24

109. If the median of $x$, $2x$, $4x$ is 12. Then mean of the data is

$x$, $2x$, $4x$ ల యొక్క మధ్యగతం **12** అయిన దత్తాంశం యొక్క అంకమధ్యమం

1. 6
2. 12
3. 14
4. 24

110. In the formula $\bar{x} = A + \frac{\sum x_i - A}{N}$ for finding the arithmetic mean by deviation method 'A' indicates

1. Frequency
2. Estimated mean
3. Deviation
4. Mid values

విచలన పద్ధతిలో అంకమధ్యమం కనుగొను సూత్రం $\bar{x} = A + \frac{\sum x_i - A}{N}$ లో 'A' ని తెలియజేసేది

1. పౌనఃపున్యం
2. ఊహించిన సగటు
3. విచలనం
4. మధ్యవిలువ

111. The tally mark that represents the number ‘7’

‘7’ ను ప్రాతినిధ్యపరిచే గణనచిహ్నం

1. 
2. 
3. 
4. 

112. The value of 127.1 $\div$ 1000 is

127.1 $\div$ 1000 విలువ

1. 0.1271
2. 1.271
3. 12.71
4. 1271

113. The area of rectangle whose length $6\frac{1}{2}$ cm and breadth $3\frac{1}{2}$ cm is (in $cm^2$)

పొడవు $6\frac{1}{2}$ సెం.మీ. మరియు వెడల్పు $3\frac{1}{2}$ సెం.మీ. గా కలిగిన దీర్ఘచతురస్ర వైశాల్యం (చ.సెం.మీ.లలో)

1. $18\frac{1}{4}$
2. $18\frac{1}{2}$
3. $22\frac{3}{4}$
4. $22\frac{3}{2}$

114. The additive inverse of $\left(\frac{-7}{13}\right)$ is

$\left(\frac{-7}{13}\right)$ యొక్క సంకలన విలోమము

1. $\frac{7}{13}$

2. $\frac{-7}{13}$

3. $\frac{13}{7}$

4. $\frac{-13}{7}$

115. “Mathematics is the science of indirect measurement” defined by

1. Aristotle
2. August Comte
3. Benjamin Pierce
4. Archimedes

“గణితమంటే పరోక్ష మాపన శాస్త్రం” అని నిర్వచించినవారు

1. అరిస్టాటిల్
2. అగస్ట్ కోమ్టే
3. బెంజిమిన్ పియర్స్
4. ఆర్కిమెడిస్

116. In Affective domain the very highest level objective is

1. Characterisation
2. Naturalisation
3. Imitation
4. Organisation

“భావావేశ రంగం” లో అత్యున్నతస్థాయి లక్ష్యం

1. లాక్షణీకరణం
2. సహజీకరణం
3. అనుకరణం
4. వ్యవస్థాపన

117. One of the characteristic features of "Inductive Method" is

1. General to specific
2. Known to unknown
3. Concrete to abstract
4. Principle to example

"ఆగమన పద్ధతి" యొక్క ఒక లక్షణము

1. సాధారణ విషయాల నుండి ప్రత్యేక విషయాలకు
2. తెలిసిన విషయాల నుండి తెలియని విషయాలకు
3. మూర్తం నుండి అమూర్తానికి
4. సూత్రం నుండి ఉదాహరణకు

118. This shows the largest amount of learning as per "Edgar Dale's cone of experience"

1. Field trips
2. Verbal symbols
3. Dramatic experiences
4. Direct purposeful experience

"ఎడ్గార్ డేల్ అనుభవాల శంఖువు" నందు అత్యధిక అభ్యసనమును సూచించునది

1. క్షేత్ర పర్యటనలు
2. శాబ్దిక సంకేతాలు
3. నాటకీకరణ అనుభవాలు
4. ప్రత్యక్ష ప్రాయోజిక అనుభవాలు

119. The second step in writing the lesson plan as per "Herbartian Approach"

1. Association
2. Generalisation
3. Recapitulation
4. Presentation

"హెర్బార్ట్ ఉపగమము"ను అనుసరించి పాఠ్యపథక రచనలో రెండవ సోపానము

1. సంసర్గం
2. సాధారణీకరణం
3. పునర్విమర్శ
4. విషయ విశదీకరణం

120. The Academic Standard to be tested through the following test item
"write the number 7253 in words"

1. Reasoning - Proof
2. Communication
3. Connection
4. Representation - Visualization

"7253 ను అక్షరాలలో రాయండి" అను పరీక్షాంశం ద్వారా పరీక్షించదలచిన విద్యాప్రమాణము

1. కారణాలు చెప్పుట - నిరూపణలు చేయుట
2. వ్యక్తపరచడం
3. అనుసంధానం
4. ప్రాతినిధ్యపరుచుట - దృశ్యీకరణ

121. Pick up the incorrect statement

1. Plants release oxygen
2. Oxygen does not dissolve in water
3. Oxygen help organisms to live
4. Animals release Carbon dioxide

సరికాని వాక్యాన్ని ఎన్నుకోండి

1. చెట్లు ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి
2. ఆక్సిజన్ నీటిలో కరగదు
3. ఆక్సిజన్ ప్రాణులకు జీవనాధారం
4. జంతువులు కార్బన్‌డైఆక్సైడ్‌ను విడుదల చేస్తాయి

122. The attracting capacity of a bar magnet is more at

1. North pole only
2. South pole only
3. Both the poles of the magnet
4. At the centre of the magnet

ఒక దండయస్కాంతం యొక్క ఆకర్షించే లక్షణం ఎక్కువగా ఉండే ప్రాంతం

1. ఉత్తర ధృవం వద్ద మాత్రమే
2. దక్షిణ ధృవం వద్ద మాత్రమే
3. రెండు అయస్కాంత ధృవాలవద్ద
4. అయిస్కాంత మధ్యభాగంలో

123. This is used as rearview mirror in vehicles

1. Convex mirror
2. Concave mirror
3. Plane mirror
4. Mirror with irregular surface

వాహనాలలో రియర్‌వ్యూ మిర్రర్‌గా వాడబడేది

1. కుంభాకార దర్పణం
2. పుటాకార దర్పణం
3. సమతల దర్పణం
4. అక్రమాకారతలం గల దర్పణం

124. The unit to measure the consumption of electricity in our homes is

1. Watt
2. Watt-hour
3. Kilowatt-hour
4. Volt

మన ఇండ్లలో విద్యుత్ వినియోగాన్ని లెక్కించడానికి వాడే యూనిట్

1. వాట్
2. వాట్‌గంట
3. కిలోవాట్ గంట
4. వోల్ట్

125. The force acting perpendicular to an unit area of surface is

1. Pressure
2. Work
3. Power
4. Energy

ప్రమాణ వైశాల్యం గల తలంపై లంబంగా పనిచేసే బలము

1. పీడనము
2. పని
3. సామర్థ్యం
4. శక్తి

126. Less polluting fuel

1. Coal
2. Petrol
3. Kerosene
4. Natural gas

తక్కువ కాలుష్యాన్ని కలుగజేసే ఇంధనం

1. నేలబొగ్గు
2. పెట్రోల్
3. కిరోసిన్
4. సహజవాయువు

127. The largest flower in the world is

1. Bird of Paradise
2. Rafflesia
3. Passiflora
4. Bottle Brush

ప్రపంచంలో అతి పెద్ద పుష్పం

1. బర్డ్ ఆఫ్ ప్యారడైస్
2. రఫ్లేషియా
3. ఫ్యాసిఫ్లోరా
4. బాటిల్‌బ్రష్

128. The number of cannines, incisors, molars and pre-molars that present in a human being mouth respectively are

మానవుని నోటిలో కోర, కొరకు, విసురు మరియు నములు దంతాల సంఖ్యలు వరుసగా

1. 8, 8, 4, 8
2. 4, 8, 4, 12
3. 4, 8, 12, 8
4. 12, 4, 2, 4

129. Usually cotton crops are cultivated in

1. Black soil
2. Red soil
3. Sandy soil
4. Laterite Soil

ప్రత్తి పంటను సాధారణంగా ఈ నేలల్లో పండిస్తారు

1. నల్లరేగడి నేలలు
2. ఎర్ర నేలలు
3. ఇసుక నేలలు
4. లాటిరైట్ నేలలు

130. The parts in plants that help in gaseous exchange

1. Veins, Stomata
2. Stomata, Lenticels
3. Veins, Lenticels
4. Veins, Midrib

మొక్కలలో వాయు వినిమయానికి సహాయపడే భాగాలు

1. ఈనెలు, పత్రరంధ్రాలు
2. పత్రరంధ్రాలు, లెంటిసెల్స్
3. ఈనెలు, లెంటిసెల్స్
4. ఈనెలు, నడిమి ఈనె

131. The state where Jim Corbett National Park is located

1. Uttar Pradesh
2. Madhya Pradesh
3. Uttarakhand
4. Chhattisgarh

'జిమ్‌కార్బెట్ నేషనల్ పార్క్' ఉన్న రాష్ట్రం

1. ఉత్తరప్రదేశ్
2. మధ్యప్రదేశ్
3. ఉత్తరాఖండ్
4. ఛత్తీస్‌ఘడ్

132. "Father of white Revolution"

1. Norman Borlag
2. M. S. Swaminadhan
3. J. K. Kurian
4. B.V. Rao

"శ్వేతవిప్లవ పితామహుడు"

1. నార్మన్ బోర్లాగ్
2. ఎం. ఎస్. స్వామినాథన్
3. జె. కె. కురియన్
4. బి. వి. రావు

133. This area has the greatest potential for mineral oil and gas in Andhra Pradesh.

1. Nagavali Vamsadhara basin
2. Krishna Godavari basin
3. Penna and Swarnamukhi basin
4. Keveri Thunga Bhadra basin

ఆంధ్రప్రదేశ్‌లో సహజ వాయువు, పెట్రోలియం విస్తారంగా లభించే ప్రాంతం

1. నాగవళి వంశధారా బేసిన్
2. కృష్ణా, గోదావరి బేసిన్
3. పెన్నా మరియు స్వర్ణముఖి బేసిన్
4. కావేరి, తుంగభద్ర బేసిన్

134. The gold coin of Roman period was

1. Pana
2. Besant
3. Nishka
4. Ghatika

రోమన్ల కాలంలోని బంగారునాణెం

1. పాణా
2. బిసాంత్
3. నిష్క
4. ఘటిక

135. One of the founder members of 'Krishna Patrika' was

1. Mutnoori Krishna Rao
2. Ravi Krishna Reddi
3. Kasinadhuni Nageswara Rao
4. Gopalakrishna Gokhale

'కృష్ణా' పత్రిక వ్యవస్థాపకులలో ఒకరు

1. ముట్నూరి కృష్ణారావు
2. రావి కృష్ణారెడ్డి
3. కాశీనాధుని నాగేశ్వరరావు
4. గోపాలకృష్ణ గోఖలే

136. The city in Rajasthan which is very famous for its sweets and savouries

1. Jaipur
2. Ajmer
3. Bikaner
4. Jaisalmer

రాజస్థాన్‌లోని ఈ నగరం మిఠాయిలకు, పిండివంటలకు ప్రసిద్ధి చెందింది.

1. జైపూర్
2. ఆజ్మీర్
3. బికనీర్
4. జైసల్మీర్

137. 'Dogger Bank' is located in this sea

1. Bay of Bengal
2. Arabian sea
3. South China Sea
4. North Sea

"డాగర్ బ్యాంకు" ఈ సముద్రంలో ఉంది.

1. బంగాళాఖాతం
2. అరేబియా సముద్రం
3. దక్షిణ చైనా సముద్రం
4. ఉత్తర సముద్రం

138. The Mount Kilimanjaro is in this country

1. Tanzania
2. Kenya
3. Ghana
4. South Africa

కిలిమంజారో పర్వతం ఈ దేశంలో ఉంది.

1. టాంజానియా
2. కెన్యా
3. ఘనా
4. దక్షిణాఫ్రికా

139. “Navaratnas’’ were the poets in the court of

1. Chandragupta Mourya
2. Chandragupta Vikramaditya
3. Harshavardhana
4. Raja Raja Chola

“నవరత్నాలు” వీరి ఆస్థాన కవులు

1. చంద్రగుప్త మౌర్యుడు
2. చంద్రగుప్త విక్రమాదిత్యుడు
3. హర్షవర్ధనుడు
4. రాజ రాజ చోళుడు

140. Bhakta Tukaram belongs to this king’s regime

1. Akbar
2. Sri Krishnadevarayalu
3. Shivaji
4. Sambhaji

భక్త తుకారాం ఈ రాజు పరిపాలనా కాలానికి చెందినవాడు

1. అక్బర్
2. శ్రీకృష్ణదేవరాయలు
3. శివాజీ
4. శంభాజీ

141. The important fair for Gonds is

1. Nagoba
2. Gussadi
3. Akipen
4. Dhinsa

గోండులకు ముఖ్యమైన జాతర

1. నాగోబా
2. గుస్సాడి
3. అకిపెన్
4. ధింసా

142. If you dial 104, we will get,

1. free food
2. free medical suggestions
3. a complaint registered
4. banking transactions

104 నెంబరుకు ఫోన్ చేస్తే

1. ఉచిత భోజన సదుపాయం కల్పించబడుతుంది.
2. ఉచితంగా ఆరోగ్య సలహాలు పొందవచ్చు.
3. ఫిర్యాదు నమోదు చేయబడుతుంది.
4. బ్యాంకింగ్ లావాదేవీలు జరుగుతాయి.

143. The triangular areas formed by alluvial soils are

1. Rivers
2. Deltas
3. Triangles
4. Alluvial soils

ఒండ్రు మట్టితో ఏర్పడే త్రిభుజాకార ప్రాంతాలు

1. నదులు
2. డెల్టాలు
3. త్రిభుజాలు
4. ఒండ్రు భూములు

144. A good example for leguminous green manure crop

1. Jeeluga
2. Sugar cane
3. Cabbage
4. Alpha grass

లెగుమినేసికి చెందిన పచ్చిరొట్ట పంటకు మంచి ఉదాహరణ

1. జీలుగ
2. చెరకు
3. క్యాబేజి
4. ఆల్ఫాగడ్డి

145. One of the following is included in the syntactic structure of Science

1. Facts
2. Theories
3. Inquiry
4. Concepts

కింది వానిలో ఒకటి విజ్ఞానశాస్త్రం యొక్క సంశ్లేషణాత్మక నిర్మాణంలో పొందుపరచబడినది

1. యదార్థాలు
2. సిద్ధాంతాలు
3. అన్వేషణ
4. భావనలు

146. The specification 'Reads contemporary history and politics books, magazines, handouts' comes under the objective

1. Application
2. Skill
3. Appreciation
4. Interest

"సమకాలీన చారిత్రక, రాజకీయ అంశాల పుస్తకాలు, సంచికలు, కరపత్రికలు చదువును" అనే స్పష్టీకరణ కింది లక్ష్యానికి సంబంధించినది

1. వినియోగము
2. నైపుణ్యము
3. అభినందన
4. అభిరుచి

147. "The distribution of plants and animals throughout the world" can be taught by correlating Biological Science with

1. Geology
2. History
3. Geography
4. Physical Sciences

'మొక్కలు, జంతువులు ప్రపంచమంతటా వ్యాప్తి చెందటం' ఈ అంశాన్ని జీవశాస్త్రంతో ఈ సబ్జక్టుకు సహసంబంధం ఏర్పరచి బోధించవచ్చు

1. భూగర్భ శాస్త్రం
2. చరిత్ర
3. భూగోళ శాస్త్రం
4. భౌతిక శాస్త్రాలు

148. The percentage of learning is highest through the following sense

1. Taste
2. Touch
3. Smell
4. Sight

కింది జ్ఞానం (సెన్స్) ద్వారా జరిగే అభ్యసనం అత్యధిక శాతంలో ఉంటుంది

1. రుచి
2. స్పర్శ
3. వాసన
4. దృష్టి / చూడటం

149. ‘As per time table, syllabus can be completed within the prescribed time’ – This statement is most suitable to this method of teaching.

1. Lecture method
2. Project method
3. Heuristic method
4. Problem solving method

‘కాల నిర్ణయ పట్టిక ప్రకారం నిర్దేశిత కాలంలో సిలబస్‌ను పూర్తిచేయవచ్చు’ - ఈ ప్రవచనం ఈ బోధనా పద్ధతికి చక్కగా వర్తిస్తుంది.

1. ఉపన్యాస పద్ధతి
2. ప్రకల్పనా పద్ధతి
3. అన్వేషణా పద్ధతి
4. సమస్యా పరిష్కార పద్ధతి

150. Achievement test among the following

1. Rating scale
2. Intelligence test
3. Questionnaire
4. Checklist

కింది వానిలో సాధన నికష

1. రేటింగ్ స్కేలు
2. ప్రజ్ఞాపరీక్ష
3. ప్రశ్నావళి
4. చెక్‌లిస్ట్